క్లుప్తంగా

నేడు మన్యం బంద్

కురుపాం: మన్యం బంద్‌కు అందరూ సహక రించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, గిరిజన సంఘం సహాయ కార్యదర్శి పి.తిరుపతిరావు కోరారు. ఆదివాసీ హక్కులు, వారిపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గురువారం మన్యం బంద్ పాటించ నున్నట్టు తెలిపారు. వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు బంద్‌కు స్వచ్ఛందంగా సహకరిం చాలని కోరారు. గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి.మోహనరావు, కె.సుందరరావు, గిరిజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కళావతి పరామర్శ



సుగుణాకర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కళావతి

పాలకొండ: పట్టణంలోని పెదకాపు వీధికి చెం దిన కిలారి సుగుణాకర్‌రావు కుటుంబాన్ని ఎమ్మెల్యే కళావతి బుధవారం పరామర్శిం చారు. వైఎస్సార్‌సీ నాయకుడు అయిన సుగు ణాకర్‌రావు మంగళవారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఆమెతో పాటు కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కడగల రమణ, కిల్లారి మోహన్, దుప్పాడ పాపినాయుడు, కోడెం విజయ్‌కు మార్ తదితరులు ఉన్నారు.

ఆస్పత్రిలో పింఛన్ అందజేత



ఆస్పత్రిలో వృద్ధుడు గోపినాథం వేలిముద్ర తీసుకుంటున్న వలంటీర్ రామకృష్ణ

భామిని: మండలంలోని కీసరకు చెందిన వృ ద్ధుడు జడుం గోపినాథం ఆరోగ్యశ్రీతో మెదడు శస్త్రచికిత్స చేయించుకొని శ్రీకాకుళం కిమ్స్ ఆస్పత్రిలో కొన్నాళ్లుగా వైద్యసేవలు పొందుతు న్నాడు. వలంటీరు సింహాద్రి రామకృష్ణ, వైఎ స్సార్‌సీపీ నాయకుడు వలరౌతు రామకృష్ణతో కలిసి బుధవారం ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అంద జేశారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం



అగ్నిప్రమాదాల నివారణపై ప్రయోగాత్మకంగా వివరిస్తున్న అధికారి సుధాకర్‌రావు

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై అవ గాహన పెంపొం దించు కోవాలని అగ్నిమాపక అధికారి సుధాకర్‌రావు అన్నారు. అగ్నిప్రమా దాల నివారణపై పట్టణంలోని ఏరియా ఆస్ప త్రిలో బుధవారం అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఆపరేషన్ థియేటర్‌లు, ల్యాబ్‌లు తదితర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు ఏ విధంగా సంభవిస్తాయి, వాటిని ఎలా నివారించాలన్న అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు.కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది సీతారాం, సురేష్‌కుమా ర్, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో 70 మొక్కలు నాటాలి



మాట్లాడుతున్న డ్వామా జిల్లా ఏపీడీ శ్రీహరి

సీతానగరం: ప్రభుత్వం అమలు చేస్తున్న జగ నన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ వేతనదారులతో ప్రతి గ్రామం లో 70 మొక్కలు వంతున క్షేత్ర సహాయకులు నాటించాలని ఎస్‌ఆర్‌ఈజీఎస్ జిల్లా ఏపీడీ శ్రీహరి సూచించారు. ఈ మేరకు బుధవారం ఎస్‌ఆర్‌ఈజీఎస్ మండల కార్యాలయంలో ఏపీఓ భాను అధ్యక్షతన ఉపాధిహామీ పనుల ప్రగతి, భవిష్యత్‌లో చేపట్టవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భం గా ఏపీడీ శ్రీహరి మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకం అమలులో భాగంగా గ్రామా ల్లో చెరువుల అభివృద్ధి పనులు చేసిన ప్రాం తాల్లో నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అలాగే పనులు నిర్వహించనున్న చోట్ల ప్రతిపా దనలు తయారుచేసి ఉన్నతాధికారులకు సమ ర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపా ధిహామీ మండల సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య భాగ్యం



వీరఘట్టం: వండవలో సామూహిక సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు అందజేస్తున్న సర్పంచ్ గౌరమ్మ



పాలకొండ రూరల్: కస్పావీధి కేంద్రం - 2లో పోష కాహార కిట్లు అందిస్తున్న చైర్‌పర్సన్ రాధాకుమారి

- ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

వీరఘట్టం: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో గర్భి ణులు, బాలింతలు, చిన్నారులకు మరింత పౌష్టికా హారం అందుతోందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్ సంపూర్ణ పోషణతో గర్భిణులు, బాలింతలు ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నారన్నారు. వీరఘట్టం మండలం వండవలో అంగన్‌వాడీ కేం ద్రంలో బుధవారం ఇంటికే పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనతను అధిగమించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. ప్రతీ నెలా 1 కిలో కందిపప్పు, 3 కిలోల బియ్యం, 250 గ్రాములు బెల్లం, 250 గ్రాముల చిక్కీలు, 500 గ్రాముల నూనె, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, 1 కిలో రాగిపిండి తదితర సరుకులను వైఎస్సార్ సంపూర్ణ కిట్లు ద్వారా అందజేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలో పేతానికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుం దని ఎమ్మెల్యే కళావతి అన్నారు. అనంతరం పలు వురు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పసుపు, కుంకుమతో పాటు జాకెట్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ పర్రి విజ యకుమారి, సర్పంచ్‌లు పులిటి గౌరమ్మ, కె.వి.రమ ణమూర్తి, ఎంపీటీసీలు మంతిని హేమలత, సీడీపీ వో సిమ్మాలమ్మ, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, శాంతి కుమారి, జ్ఞానమ్మ తదితరులతో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

పాలకొండ రూరల్: గర్భిణులు, బాలింతల చక్కటి ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, దీన్ని గుర్తించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంది స్తోందని నగర పంచాయతీ అధ్యక్షురాలు యందవ రాధాకుమారి అన్నారు. కస్పావీధి సెక్టార్ 2లో వైఎ స్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యకర్త శారద తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు ఘనంగా నివాళులు



పాలకొండ: పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



పాలకొండ రూరల్: పింగళి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠకులు, సిబ్బంది

పాలకొండ: జాతీయ జెండా రూపకర్త పింగళి వెం కయ్య జయంతిని పట్టణంలోని వెంకమ్మపేట ప్రభు త్వ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠ శాల హెచ్‌ఎం పరంకుశంనాయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది వెంకయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పింగళి వెంకయ్య జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

దేశ కీర్తిపతాక సృష్టికర్త పింగళి

పాలకొండ రూరల్: దేశం కీర్తిని ప్రతిబింబించే జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య అని స్థానిక శాఖా గ్రంథాలయ ఇన్‌చార్జి బబ్బూరి గణేష్ బాబు అన్నారు. పింగళి జయంతిని గ్రంథాలయం లో బుధవారం నిర్వహించారు. పింగళి చిత్రపటా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

పక్కాగా పారిశుద్ధ్య పనులు



స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పైడితల్లి తదితరులు

గరుగుబిల్లి: గ్రామాలలో పారిశుద్ధ్యం పనులను పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యద ర్శులతో ఫ్రైడే, ప్రియా సాఫ్ట్‌వేర్, స్వచ్ఛ సర్వేక్షన్, తదితర అంశాలపై సమీక్షా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామాల్లో మురుగు నిల్వలు లేకుండా చూడాలన్నారు. 2022 -2 3 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిధులపై ఆడిట్‌ను నిర్వహించాల న్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తహసీల్దార్ జీవీ జనార్దన్, ఈవో పీఆర్‌డీ ఎల్.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల రహదారులకు పెద్దపీట



రహదారి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: గిరిజన ప్రాంతాల్లో రహదారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి అన్నారు. మండలంలోని పీహెచ్ రోడ్డు నుంచి దిగువదరబ వయా కర్రగూడ సీసీ రోడ్డు వరకు జరగాల్సిన పనులకు బుధవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కొన్నేళ్లుగా రహదారి లేక ఇబ్బందులు పడు తున్న దారబ రహదారికి రూ.37లక్షలు మంజూరు కావడం విశేషమన్నారు. గిరిజన గ్రామాలన్నింటికి రహదారి సౌకర్యం కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ఇప్పటికే పలు గ్రామాలకు రహదారి పనులు ప్రారంభమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.ఆదినారాయణ, పాలకొండ ఏఎంసీ చైర్మన్ హెచ్.మోహన్‌రావు, సర్పంచ్ సిమ్మయ్య, ఎం పీటీసీ హరిప్రసాద్, పార్టీ నాయకులు రాము తదిత రులు పాల్గొన్నారు.

కొండవాగు గెడ్డ సమస్య పరిశీలన

సాక్షి ఎఫెక్ట్



కొండవాగు సమస్యపై రైతులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరల్ కమర్

భామిని: మండలంలోని బాలేరు ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యపై పాలకొండ సబ్ కలెక్టర్ నూరల్ కమర్ బుధవారం స్పందించారు. కొండవాగు ఆయకట్టుకు నీరం దించండి శీర్షికన సాక్షిలో ప్రచురిత మైన కథనంపై ఆయన స్పందించారు. కొండవాగు గెడ్డ నీరు తరలింపు సమస్యను పరిశీలించారు. వంశధార ప్రాజెక్టు వరద కాలువ నిర్మాణంతో కొండవాగు గెడ్డ ప్రవాహానికి అడ్డుపడి సుమారు 400 ఎకరాల ఆయ కట్టు భూములకు సాగునీరు అందడం లేదని గుర్తిం చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య నెల కొందని ఆయకట్టు రైతులు, నీటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు బోడాల చిన్నయ్యదొర, రొక్కం రామారావు వివరించారు. కాలువ పైనుంచి వాగు నీరు పైపులతో తరలించడం శ్రమతో కూడిన విష యాన్ని చూపించారు. దీంతో సబ్ కలెక్టర్ వంశధార ఈఈ త్రినాధమూర్తితో సంప్రదించి వరద కాలు వపై కొండవాగు గెడ్డ నీరు తరలింపునకు అవసర మైన చర్యలపై ప్రశ్నించారు. గెడ్డనీరు తరలించడా నికి అవసరమైన సూపర్ పాజేజ్ నిర్మాణానికి ప్రతి పాదించినట్టు ఈఈ త్రినాధమూర్తి స్పష్టం చేశారు. ఆయకట్టు రైతులు ఆందోళన చెందాల్సిన పని లేద ని, సూపర్ పాసేజ్ నిర్మాణం సాగుతుందని సబ్ కలెక్టర్ వివరించారు. ఆయన వెంట వంశధార డీఈ భవానీశంకర్, తహసీల్దార్ నీలాపు అప్పారావు, రైతులు ఉన్నారు.

బాస్కెట్ బాల్ కిట్లు వితరణ



బాస్కెట్ కిట్లుతో యువత

సీతంపేట: స్థానిక గ్రీన్ ఫీల్డ్ స్టేడియం ఆవరణలో బాస్కెట్ బాల్ ఆడే యువతకు కిట్లును పోలీస్ కాని స్టేబుళ్లు ఈశ్వరరావు, గణేష్, రాములు బుధవారం పంపిణీ చేశారు. మన్యం యువత వీటిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ప్రతీ రోజు బాస్కె ట్‌బాల్ ఆడి రాణించాలన్నారు.

సికిల్‌సెల్ ఎనీమియా బాలుడికి పింఛన్



పింఛన్ అందజేస్తున్న ఎంపీటీసీ గణేష్

సీతంపేట: కుశిమి గ్రామ సచివాలయం పరి ధిలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న సంతమల్లి గ్రామానికి చెందిన వూయక మం దిర్ అనే బాలుడికి బుధవారం ఎంపీటీసీ గణేష్ ఆధ్వర్యంలో రూ.10 వేల పింఛన్ అంద జేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొ న్నారు.

మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్టు

పాలకొండ రూరల్: మండలంలోని చిన్నమంగ ళాపురం గ్రామానికి చెందిన యు.చంద్రరావు మద్యం అక్రమంగా తరలిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఎస్‌ఐ బి.శివప్రసాద్ నేతృత్వంలో పోలీసులు బుధవారం విజుబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న సమయంలో అందిన విశ్వస నీయ సమాచారంతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడితో సహా అక్రమంగా తరలి స్తున్న 54 మద్యం క్వార్టర్ బాటిళ్లను అదు పులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ సం దర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా సమాచారం ఇవ్వాలని కోరారు.

పోషకాహారాన్ని గర్భిణులు భుజించాలి



గర్భిణులకు సంపూర్ణ పోషణ కిట్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు

సీతానగరం: మండలంలోని అంగన్‌వాడీ కేం ద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారం గర్భిణుల రక్తహీనత నివారణకు దోహదపడుతుందని జెడ్పీటీసీ సభ్యుడు ఎం.బాబ్జీ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని అంగ న్వాడీ కేంద్రం-1లో పెదభోగిలి పంచాయతీలో ఉన్న నాలుగు గ్రామాల గర్భిణులకు సర్పంచ్ జె.తేరేజమ్మ ఆధ్వర్యంలో సీతానగరం, గుచ్చిమి సెక్టార్ల సూపర్‌వైజర్ యు.పూర్ణిమ పౌష్టి కాహారం సరుకులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ బాబ్జీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహి ళల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశపెట్టింద న్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా వినియోగించి రక్తహీనత లోపాన్ని గర్భిణులు అధిగ మించాలని హితవు పలికారు. కార్యక్ర మంలో సర్పంచ్ సీహెచ్ కృష్ణ, 5 అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించండి



వాహన చోదకులతో మాట్లాడుతున్న ఎస్సై కె. నీలకంఠం

సీతానగరం: మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో ద్విచక్ర, ఇతర వాహన చోదకులు సహకరించాలని ఎస్సై కె.నీలకంఠం కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర రహదారిపై హనుమాన్ జంక్షన్ కూడలిలో వాహ నాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రతి కూడలి వద్ద సిబ్బంది విధులు నిర్వహిస్తున్నార న్నారు. వాహనాలు నడిపే సమయంలో వేగాన్ని నియంత్రించి ఇతర వాహ నాల రాక పోకలను గమనించి నడపాలని కోరారు. వాహనాలు నడిపే సమ యంలో నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన రికార్డు లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని డ్రైవింగ్‌లో అనుభవం లేనివారికి వాహనాలను ఇవ్వరాదని హితవు పలికారు. అలాగే వాహల నాపై విధించిన చలానాల పాత బకాయిలను చెల్లించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం మేలు



మాట్లాడుతున్న డీపీఎం షణ్ముఖరాజు

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయం మన జీవన విధా నంగా మలుచుకోవాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు పి.షణ్ముఖరాజు అన్నారు. మండలం లోని తోటపల్లి ప్రకృతి ఆదిదేవోభవ ప్రాంగణంలో జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జ్ లతో బుధవారం సమీక్షా సమావేశాన్ని జట్టు ట్రస్ట్ డి.పారినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో 235 పంచాయతీల్లో, 306 సంఘాలతో 70,130మంది రైతులతో లక్షా 32వేల 589 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయడం జరుగుతుందన్నారు. నవ ధాన్యాలను సాగు చేసి భూ సారాన్ని పెంచుకొ నేలా రైతులకు వివరించాలన్నారు. పొలంబడి కార్య క్రమంలో రైతులు పాల్గొనేలా చూడాలన్నారు. శ్రీరాగి, శ్రీవరి చిరుధాన్యాలు, అపరాల విస్తీర్ణం పెం చాలన్నారు. గట్లుపై ఆకు కూరలు, కాయగూరలను సాగు చేసి అదనపు ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏవో ఆర్.విజయభా రతి, జిల్లా ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ సభ్యులు దేవీ ప్రసాద్, మానస తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యల పరిష్కారం



సర్వే సిబ్బందికి సూచనలిస్తున్న, మొబైల్ డిప్యూటీ తహసీల్దార్ సన్యాసిరావు

పాలకొండ రూరల్: ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వే ప్రక్రియ చక్కటి మార్గమని భూ సర్వే మొబైల్ డిప్యూటీ తహసీల్దార్ పల్లా సన్యాసి రావు అన్నారు. పట్టణ పరిధిలో వీరఘట్టం రహదా రిలో కొనసాగుతున్న రీ సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. రికార్డుల ప్రాప్తికి నిర్దేశిత భూమి, యజమానుల వివరాలు, ఇప్పటి వరకు జరిగిన సర్వేలో నమోదు చేసిన భూ విస్తీర్ణం, యజమానుల వివరాలపై సర్వే సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకు న్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలో ఎటువంటి లోపాలకు తావివ్వకుండా చూడాలని, రైతుల, యజమానుల సమక్షంలో సర్వే చేపట్టడంతో పాటు వారి సందేహాలు నివృత్తి చేయా లన్నారు. ఆయన వెంట మండల సర్వేయర్ పి.వెం కటరావు, వీఆర్వో బలివాడ సాయి శ్రీనివాస్, జి.గ ణేష్ తదితరులున్నారు.

నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



పాత కళ్లికోట వద్ద వృద్ధురాలితో మాట్లాడుతున్న అధికారులు

కొమరాడ: ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు నాగావళి నది ప్రవాహం పెరిగే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రాధాకృష్ణ మూర్తి అన్నారు. మండలంలోని పాత కళ్లికోట గ్రామాన్ని బుధవారం ఆయన సందర్శించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. నాగావళి నది ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, ప్రజలు పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని సూచిం చారు. ప్రస్తుతం నది ప్రవాహం నిలకడగా ఉం దన్నారు. ఇప్పటికే తోటపల్లి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారని, తద్వారా నీటి ప్రవాహన తగ్గుముఖం పడుతుందన్నారు. వీఆర్‌వో, రెవెన్యూ సిబ్బంది అం దుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట ఎంపీడీ వో మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



అట్టలిలోని జగనన్న కాలనీలో రిగ్ బోర్ ఏర్పాటు చేయిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పాలకొండ రూరల్: మండలంలోని జగనన్న కాలనీ లకు కేటాయించిన స్థలాల్లో మౌలిక వసతుల కల్ప నపై దృష్టి పెడుతున్నట్లు పనుకువలస ఎంపీటీసీ సభ్యులు కోట అజేయ్‌కుమార్ అన్నారు. అట్టలి, తుమరాడ పంచాయతీలకు సంబంధించి కేటాయిం చిన జగనన్న గృహ నిర్మాణ స్థలాల్లో రూ.2 లక్షల విలువ గల రిగ్ బోర్లు బుధవారం ఏర్పాటు చేశారు. భూగర్భ గనుల శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు చేపట్టారు. త్వరలో విద్యుత్, ఇతర సౌకర్యాలు అందుబాట్లోకి వస్తాయన్నారు. ఆయా పంచాయతీల సర్పంచులు కనుముల సంధ్యారాణి, పొట్నూరు శోభారాణి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కనుముల కల్పన, వైఎస్సార్ సీపీ నాయకులు సూర్యనారాయణ, కె.దామోదరరావు, రాము తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో

గుమ్మలక్ష్మీపురం: మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని డీఈవో ఎస్.ప్రేమ్‌కుమార్ బుధ వారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన ఉపాధ్యాయుల పాఠ్యాంశాల ప్రణాళి కలు, రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణలో అలసత్వం వద్దంటూ సూచించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా సామర్థ్యాలపై ఆరా తీశారు.

కొండాపురంలో వైఎస్సార్ కంటి వెలుగు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పాలకొండ: మండలంలోని కొండాపురం గ్రామంలో బుధవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. కంటి వైద్యులు కృష్ణారావు ఆధ్వ ర్యంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి మం దులు అందజేశారు.

శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయడానికి చర్యలు తీసుకున్నారు. కంటి సంబంధిత వ్యాధులపై అవ గాహన కలిగించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హె చ్‌పీ ఎస్.దేవి, ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

భామిని: మండలంలోని కాట్రగడ బీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహార ప్రదర్శనలు బుధవారం చేపట్టారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సిం హాచలం పాల్గొని తల్లి పాల ప్రాధాన్యతను వివరిం చారు. ఇంటి వద్దకే పౌష్టికాహారం అందజేయడం మంచి పరిణామమన్నారు. కార్యకర్త లక్ష్మి ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో బత్తిలి పీహెచ్‌సీ ఏఎన్ ఎంలు ఆరోగ్య సూత్రాలను వివరించారు. కార్యక ర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.